KR TV

మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 | సంచిక :48 | శనివారం , 18 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-

## ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్
### : అరవింద్ కేజ్రీవాల్



2లో

## సింగపూర్ ఐటీఈతో
# సీఎం రేవంత్ కీలక ఒప్పందం



న్యూస్‌డెస్క్,17జనవరి(క్రాంతిన్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు. విద్యార్థులు, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఆ దేశ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంస్థతో ఎంవోయూ కుదుర్చుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి,ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు,ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ మధ్య ఒప్పంద సంతకాలు జరిగాయి.

**పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ పర్యటన**

ప్రస్తుతం తెలంగాణ అభివృద్ధికి విదేశీ పెట్టుబడులను సాధించడమే ఎజెండాగా సింగపూర్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. రాష్ట్రంలో స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం కావడానికి ముందుకొచ్చిన సింగపూర్ ప్రభుత్వంతో కీలకమైన ఒప్పందం కుదిరింది.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీమంత్రి శ్రీధర్ బాబులు ఉన్నతాధి కారులతో కలిసి సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ను సందర్శించారు.

2లో



## 100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే..
# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం



హైదరాబాద్,17జనవరి(క్రాంతిన్యూస్): రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఇవాళ పేపర్లలో బెస్ట్ జోక్ చూసినా.. రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయిండు.. అక్కడ స్పీచ్ ఇస్తుండు.. తెలంగాణలో మొత్తం ఉద్ధరించిన.. ఢిల్లీలో కూడా ఉద్ధరిస్తానని, మీరు నా మాట నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వండి. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాం..రుణమాఫీ చేశాను. 100 రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. ఢిల్లీలో కూడా అదే చేస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? కూట్లో రాయి తీయనోడు.. ఏట్లో రాయి తీస్తాడా..? సీఎం అబద్ధాలు చెప్పొచ్చునా..? ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ అమలైంది.. అది కూడా ఫ్రీ బస్సు. మా ఊరికి బస్సే దిక్కు లేదు అని కొందరు లొల్లి పెడుతున్నరు. మీరు తిట్టే తిట్లకు రోషమున్నడు అయితే బకెట్లో నీళ్లు నింపుకుని దాంట్లో దూకి చచ్చిపోతాడు. కానీ ఆయన రేవంత్ రెడ్డి.. ఆయనకు రోషం, సిగ్గు లేదు. అబ్దదాలు చెప్పుడు ఆయనకు అలవాటు. ఒక్క మాట అడుగుతున్నా.. ఊర్లల్లో ఒక మాటిస్తే, బాకీ ఇస్తే తిరిగి ఇవ్వకపోతే కేసు పెడుతాం..

2లో

## 37 రోజులు కాదు.. దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో

37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం. . అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.



2 లో

## బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ఆదేశాలు
# కేసీఆర్ విజయం
### - హరీష్ రావు

హైదరాబాద్,17జనవరి(క్రాంతిన్యూస్ ):కృష్ణా జలాల కేటాయింపు విషయంలో 1956 అంత రాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాల పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు నిర్విరామంగా కేసీఆర్ చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులని పేర్కొన్నారు. ఇది కేసీఆర్ ప్రభుత్వం పట్టుబట్టి సాధించిన విజయం అన్నారు.



2లో

## సూపర్ సిక్స్‌లు అమలు చేయమంటే వింత మాటలు మాట్లాడుతున్నారు..



2లో

# చిరంజీవి మళ్లీ పొలిటికల్‌గా
## యాక్టివ్ కాబోతున్నారా?

హైదరాబాద్ ,17 జనవరి ( క్రాంతి న్యూస్ ):మెగాస్టార్ చిరంజీవి మళ్లీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడా? ఈసారి బీజేపీ నుంచి చక్రం తిప్పబోతున్నాడా? అంటే అవుననే అనిపిస్తోంది. కొద్దిరోజులుగా చిరంజీవిపై ప్రధాని మోదీ, బీజేపీ పార్టీ చూపిస్తున్న అభిమానం చూస్తుంటే అందరికీ అదే అనుమానం వస్తోంది. ఇదే విషయంలో కొద్దిరోజులుగా సోషల్‌మీడియాలోనూ చర్చ జరుగుతుంది.అసలు చిరంజీవి బీజేపీలో చేరబోతున్నాడని ఇటీవల జోరుగా ప్రచారం జరగడానికి ఒక కారణం ఉంది. ఇటీవల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలోని తన నివాసంలో సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. కానీ వారందరిలో మెగాస్టార్ స్పెషల్ ఎట్రాక్షన్ కావడానికి ఒక కారణం ఉంది. ఎందుకంటే కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన ఆ ఈవెంట్‌కు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఆ సమయంలో చిరంజీవితో మోదీ చాలా సాన్నిహిత్యంగా ఉన్నాడు.



2లో

## నేటిమాట


ఫలితంపై ఎంత శ్రద్ధ చూపిస్తారో, దాన్ని పొందే పద్ధతుల్లోనూ అంతే శ్రద్ధ పాటించాలి



స్వామి వివేకానంద


# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..
## గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం

ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు పచ్చజెండా ఊపింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను క్రమబద్ధీకరించే నిర్ణయానికి సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు నాలుగు గంటలపాటు కొనసాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిపారు.మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర మంత్రి పార్థసారథి మీడియా సమావేశంలో వెల్లడించారు. వైసీపీ హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాలు నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై మంత్రుల కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని అన్నారు



4లో

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీ
# చరితాత్మక నిర్ణయం
### : చంద్రబాబు



అమరావతి:విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం రూ.11,440 కోట్లతో ప్యాకేజీని ప్రకటించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర ప్యాకేజీ చరితాత్మక నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

# సింగపూర్ ఐటీఈతో సీఎం రేవంత్ కీలక ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

న్యూస్ డెస్క్,17 జనవరి ( క్రాంతి న్యూస్ ): సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును రేవంత్ రెడ్డి బృందం పరిశీలించింది. ఆయా రంగాలలో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో రేవంత్ రెడ్డి ముచ్చటించారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఐటీఈ ప్రతినిధి బృందం త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించనుంది.

## యువతకు కావాల్సిన శిక్షణ

సింగపూర్ ఐటిఇ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసుల వారికైనా పరిశ్రమలు, ఐటి సంస్థల సహకారంతో జాబ్ కు సరిపోయే శిక్షణ అందిస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటిఇ లో ప్రస్తుతం 28 వేల మంది ట్రైనింగ్ తీసుకుంటారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్లైన్, క్యాంపస్ ట్రైనింగ్ దొరుకుతుంది. ఐటిఇకి ఐదు వేల పరిశ్రమలతో పార్టనర్ షిప్ ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు నేరుగా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటిఇ తో శిక్షణ ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటిఇ పాఠ్యాంశాలను (కరికులమ్) మనం కూడా ఉపయోగించుకునే వీలు కలుగుతుంది.

## అపార అవకాశాలు

యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని పరిగెడుతున్న ప్రపంచంతో పోటీ పడాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా నిపుణుల కొరత ఉందని, వృత్తి నైపుణ్యం లేకపోవడంతో నిరుద్యోగం పెరుగుతుందన్నారు. చాలా మందికి డిగ్రీ పట్టాలున్నా ఉద్యోగాలు దొరకడం లేదని ఆలోచించారు. అందుకే తెలంగాణ విద్యార్థులకు అన్ని రకాల నైపుణ్యాలను అందించి.. దేశానికి ఆదర్శంగా నిలిపేందుకు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' ఏర్పాటు చేస్తున్నామని గతంలో రేవంత్ రెడ్డి వెల్లడించారు.



# 100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం

మొదటి పేజీ తరువాయి

420 కేసు పెడుతాం.. చీటింగ్ చేసిండు అని. మరి ఇన్ని మోసాలు చేసిన కాంగ్రెస్ సర్కార్‌ను విడిచి పెడుదామా..? అని కేటీఆర్ ప్రజలను అడిగారు. రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారణా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ ఢిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

కేసీఆర్ మీకు బిచ్చమేసినట్టు రైతుబంధు కింద రూ. 10 వేలు ఇస్తుండు.. నన్ను గెలిపిస్తే రూ. 15 వేలు ఇస్తానని అన్నాడు. ఏడాది దాటిపోయింది.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నికలప్పుడు 7600 కోట్లు రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమైతే ఈసీకి ఉత్తరం రాసిండు రేవంత్ రెడ్డి. ఈ టైమ్‌లో వేస్తే కేసీఆర్‌కు ఓట్లు వేస్తారని చెబితే మోదీ ప్రభుత్వం ఆపింది. ఎన్నికలు అయిపోయాక రైతులను ఇబ్బంది పెట్టిండు. కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. అందుకే ఇవాళ ధర్నా పెట్టాం. ఎందుకంటే.. ఇది ప్రారంభం మాత్రమే.. రాష్ట్రమంతా ధర్నాలు పెడుతాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు ఇవ్వాలి రైతుభరోసా. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబందును ఎగ్గొట్టిండు.. దాన్ని కూడా విడిచి పెట్టొద్దు అని కేటీఆర్ చెప్పారు.



# 37 రోజులు కాదు.. దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ఈ ఏడాది 30 వేలు బాకీ ఉన్నాడు. ఓట్లు అడిగితే 30 వేలు చెల్లించి ఓట్లు అడగండి అని కాంగ్రెసోళ్లకు చెప్పండి. రేపు తప్పిదారి.. 12 వేలు ఇస్తుండుగా అని ఓట్లు వేస్తే.. మళ్లీ ఇవ్వడు. ఓట్లప్పుడు మాత్రమే పైసలు ఇస్తడు.. సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు.

ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్లైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు.

# బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆదేశాలు కేసీఆర్ విజయం - హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచి కేసీఆర్ చేసిన వాదనతో ఎట్టకేలకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏకీభవించడం వల్ల నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేసీఆర్ కొట్లాడి సాధించిన విజయాన్ని కూడా తమ ఘనతగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యానికి నిదర్శనం అని హరీష్ రావు దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని.. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89ని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే తెచ్చిందన్నారు. క్రిష్ణా నీటి వాటా విషయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేస్తే, దాన్ని సరిదిద్దడానికి పదేండ్ల కాలం పట్టిందన్నారు.

నీటి వాటాల్లో తెలంగాణ హక్కులు సాధించేందుకు ఆనాడు కేసీఆర్.. సీఎం హోదాలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు హాజరై తెలంగాణ పక్షాన వాదనలు వినిపించారని, దీంతో తెలంగాణకు న్యాయం దక్కే అవకాశాలు మెరుగు పడ్డాయని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన నెల రోజులకే సీఎం కేసీఆర్ ఆదేశాలతో, ఆనాటి సాగునీటి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీ జలాల వివాదాల చట్టం 1956, సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ 14.7.2014 నాడే లేఖ రాసినట్లు గుర్తుచేశారు.

"అయితే కేంద్రం ISRWD చట్టానికి బదులుగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం విచారణకు ఆదేశించింది. ఈ విచారణ వలన తెలంగాణకు న్యాయమైన వాటా లభించే అవకాశం లేదని సీఎం కేసీఆర్ భావించారు. అందుకే ఆయన నిరంతరాయంగా ISRWD Act 1956, సెక్షన్ 3 ప్రకారం పునఃపంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేస్తూ వచ్చారు." అని తెలిపారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం 2015లోనే నాటి కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందని హరీష్ రావు గుర్తుచేశారు. అక్టోబర్ 2020 లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనూ ఇదే అంశంపై తీవ్రంగా పట్టుబట్టినట్లు గుర్తు చేశారు. కేసీఆర్ ఒత్తిడికి తలొగ్గిన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం వేసిన కేసును విరమించుకునే షరతుపై ట్రిబ్యునల్ కి రిఫర్ చేయడానికి అంగీకరించిందన్నారు.

అయితే కేసు విరమించుకున్న తక్షణమే ట్రిబ్యునల్ వేసేందుకు హామీ ఇవ్వాలని కెసిఆర్ పట్టు బడితే, మేము న్యాయ మంత్రిత్వ శాఖ సలహా తీసుకున్న తర్వాతనే ఒక నిర్ణయం ప్రకటిస్తామని నాడు కేంద్ర మంత్రి అన్నారని తెలిపారు. కేంద్ర మంత్రి షెఖావత్ ను మరొక సారి ఢిల్లీలో కలిసిన తర్వాత ఆయన హామీ మేరకు కేసును నాటి సీఎం కేసీఆర్ విత్ డ్రా చేయాలంటూ అధికారులను ఆదేశించారని తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం 2021 జూన్ లో విత్ డ్రా పిటిషన్ వేసింది. సుప్రీం కోర్టు అక్టోబర్ 2021లో పిటిషన్ అనుమతించిందన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అక్టోబర్ 2023వ తేదీనే సెక్షన్ 3 కింద నీటి విభజన కోసం ట్రిబ్యునల్ కు కేంద్ర ప్రభుత్వం టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ (TOR) ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో వేదికల ద్వారా బీఆర్ఎస్ చేసిన పోరాట ఫలితమే తాజాగా సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాలన్నారు. ఒకవైపు సెక్షన్ 3 ప్రకారం నీటి వాటా జరగాలని శాశ్వత పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, మరోవైపు తాత్కాలికంగా నీటి వాటాను 50 శాతం పెంచాలని పోరాటం కొనసాగించామన్నారు. ఇందులో భాగంగానే ట్రిబ్యునల్ ముందు 575 టీఎంసీల నీటి వాటా డిమాండ్ పెట్టినట్లు గుర్తు చేశారు.

KRMB సమావేశాల్లో, కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖల్లో ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా తెలంగాణకు కృష్ణా జలాల్లో 50శాతం వాటా ఇవ్వాలని నిరంతరాయంగా తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూనే వచ్చిందన్నారు. ఇప్పటికే 10 ఏండ్ల విలువైన కాలం హరించుకుపోయింది. తెలంగాణ దశాబ్దాలుగా కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను కోల్పోయింది. కనుక సెక్షన్ 3 కింద విచారణ త్వరితగతిలో పూర్తి చేసి న్యాయమైన వాటా వచ్చే విధంగా చేయాలని ట్రిబ్యునల్ ను బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నామన్నారు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా నదీజలాల కేటాయింపుల పై ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రకటించిన నేపథ్యంలో పటిష్టమైన వాదనలు వినిపించేలా నిష్ణాతులైన న్యాయవాదులను ఎంపిక చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ తరపున సూచించారు. సెక్షన్ 3 ప్రకారం వాదనలు వినేందుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పాక్షిక విజయమే అని, తెలంగాణ కు కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటా దక్కితేనే అంతిమ విజయం సాధించినట్లవుతుందన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత జాగురకత తో అంతిమ ఫలితాన్ని రాబట్టేలా కృషి చేయాలని కోరారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత రైతుల పాలిట శాపంలా మారిందని, కాలువలు తవ్వితే రైతుల పొలాలకు నీలిచ్చే అవకాశమున్నా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును రేవంత్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం దుర్మార్గం అన్నారు. కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పజెబుతూ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఒత్తిడి తెస్తే తప్ప మార్చుకోలేదని గుర్తు చేశారు.

నీటి కేటాయింపుల కోసం కృషి చేస్తూనే ప్రాజెక్టుల సక్రమ నిర్వహణ అవసరం అని, యాసంగిలో తగిన నీటిని అందించాలని హరీష్ రావు కోరారు. గత యాసంగిలో నీళు లేక పంటలు ఎండిపోయిన పరిస్థితినే రేవంత్ ప్రభుత్వం పునరావృతం చేస్తే అది రైతాంగం పాలిట చేసిన ద్రోహం లాగానే భావించాల్సి ఉంటుందన్నారు. ప్రాజెక్టుల్లో నీళ్లున్నా నీటి విడుదలకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతోందని రైతుల నుంచి మాకు పిర్యాదులు అందుతున్నాయని, ప్రాజెక్టుల కింద రైతులు వేసిన పంటలకు నీరివ్వాల్సిన భాధ్యత సాగునీటి శాఖదేనని స్పష్టం చేశారు.

యాసంగి సాగునీటి ప్రణాళికలో అదనంగా మరిన్ని ఎకరాలను చేర్చాలని, గత సంవత్సరం యాసంగిలో పంటలు ఎండిపోయిన పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేయాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి అన్ని విధాల సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, నీటి వాటా కోసం రాజీలేని పోరాటం చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు.

# సూపర్ సిక్స్‌లు అమలు చేయమంటే వింత మాటలు మాట్లాడుతున్నారు..

మొదటి పేజీ తరువాయి

అమరావతి,17జనవరి(క్రాంతిన్యూస్ ):

ఏపీ సీఎం చంద్రబాబుపై ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ' ఏరు దాటే దాకా ఓడ మల్లన్న.. దాటాక బోడి మల్లన్న' అనే సామెతను తలపిస్తోందని ఎక్క వేదికగా ఆరోపించారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ ఆర్భాటం చేసిన బాబు .. అమలుకొచ్చేసరికి ఆదాయం పెరిగితేనే అంటూ మడతపేచి పెట్టారని దుయ్యబట్టారు.

అప్పులు దొరకవని, ఆదాయం పెంచుకోవాలని, తలసరి ఆదాయం పెరగాలని, మనుషులు మన ఆస్తి అంటూ వింత వింత మాటలు చెప్తున్నారు. ఆడలేక మద్దెల దరువన్నట్లుందని బాబు వ్యవహారముందని ఆరోపించారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చే ముందు తెలియదా రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని..? సూపర్ సిక్స్ హామీలు అమలుకు ఏటా రూ.2 లక్షల కోట్లు అవసరం ఉందని..? తెలియదా అంటూ ప్రశ్నించారు.

రాష్ట్ర బడ్జెట్ మొత్తం డైవర్ట్ చేసినా ఇంకా నిధుల కొరత ఉంటుందని తెలియదా..? అని అన్నారు. కేంద్రానికి మీరొక్కరే కాదని తెలిసినప్పుడు ఎందుకు మద్దతు ఇచ్చారు ?. రాష్ట్రాన్ని సహాయ పడనప్పుడు మోడీతో చెట్టాపట్టాలు దేనికోసమని నిలదీశారు. ప్రజలు ఓట్లేసి అధికారం ఇస్తే, ఏదో ఉద్ధరిస్తారని నమ్మకం పెట్టుకుంటే, హామీలను తుంగలో తొక్కి, విజన్ల పేరుతో , వృద్ధి రేట్ల సాకుతో కాలయాపన తప్పా..పనితనం శూన్యమని విమర్శించారు.

ఎప్పటికైనా రాష్ట్రానికి సంజీవని ప్రత్యేక హోదా. హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి. నిధులు పారాలన్నా, పరిశ్రమలు స్థాపన జరగాలన్నా, ప్రజల ఆదాయం పెరగాలన్నా.. యువతకు ఉద్యోగాలు రావాలన్నా. ప్రత్యేక హోదా ఒక్కటే శరణ్యమని షర్మిల పేర్కొన్నారు.



# చిరంజీవి మళ్లీ పొలిటికల్‌గా యాక్టివ్ కాబోతున్నారా?

మొదటి పేజీ తరువాయి

చిరంజీవికి ప్రధాని మోదీ ఇంతలా ప్రాధాన్యత ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సమయంలో కూడా చిరంజీవితో ప్రధాని మోదీ అదే ఆప్యాయత చూపించారు. కూటమి నాయకుడు అయిన చంద్రబాబు కంటే కూడా చిరంజీవితోనే ఎక్కువ చనువుగా మెదిలాడు. పవన్ కల్యాణ్, చిరంజీవి ఇద్దరినీ ఆప్యాయంగా హత్తుకోవడమే కాకుండా.. వారితో చిరునవ్వులు చిందిస్తూ.. చాలాసేపు మాట్లాడారు. మెగా బ్రదర్స్ చేతులు పట్టుకుని అభివాదం చేశారు. అప్పుడే చిరంజీవి బీజేపీలోకి చేరబోతారని ప్రచారం జరిగింది.

ప్రజా రాజ్యం అని సొంత పార్టీ పెట్టి చేతులు కాల్చుకున్న చిరంజీవి.. తన పార్టీని అప్పట్లోనే కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఫలితంగా కాంగ్రెస్ నుంచి రాజ్యసభకు నామినేటవ్వడమే కాకుండా కేంద్రమంత్రి పదవిని కూడా పొందారు. కానీ ఆ సమయంలో జరిగిన పరిణామాలను చూసిన చిరంజీవి రాజకీయాలపై విరక్తిని పెంచుకున్నాడు. అప్పటి నుంచి పొలిటిక్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అదే విషయాన్ని పలుమార్లు బహిరంగంగానే చిరంజీవి ప్రకటించారు. అందుకే తన సోదరుడు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని పెట్టి ఎన్నికల్లో జోరుగా ప్రచారం చేసినప్పటికీ బయట నుంచే మద్దతు ఇచ్చారు తప్ప.. పార్టీలో కీలకంగా వ్యవహరించలేదు. పైగా తమ్ముడి కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని.. పదవులు పొందాలని అనుకోలేదు. కానీ తాజా పరిణామాలను చూస్తుంటే.. బీజేపీనే చిరంజీవిని తమవైపు ఆకర్షించుకుంటుందని తెలుస్తోంది. ఆయన్ను పార్టీలోకి తీసుకునేలా కసరత్తు చేస్తుందని తెలుస్తోంది. రాజకీయ పార్టీలకు దూరంగా ఉండాలనే చిరు నిర్ణయాన్ని గౌరవించి.. ఆయన్ను రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు నామినేట్ చేసే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఈ వార్తల్లో ఎంత నిజముందో తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.!



# ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్

## : అరవింద్ కేజ్రీవాల్

ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు.

కాగా, ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5 లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేయాలని డిసెంబర్ 24న ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.

మరోవైపు ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్



అమలు కోసం ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

# సాంబార్ రైస్‌లో పురుగులు

సాంబార్ రైస్‌లో పురుగులు కనిపించిన సంఘటన బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో కొనసాగుతున్న మినర్వా హోటల్‌లో వెలుగు చూసింది. నగరానికి చెందిన జీ.ఎస్.రాణా గురువారం మధ్యాహ్నం మినర్వా హోటల్‌కు తన సోదరుడితో కలిసి వెళ్లి, ప్లేట్ ఇడ్లీ, ఓ సాంబార్ రైస్ ఆర్డర్ చేశారు. కొద్ది సేపట్లోనే సాంబార్ రైస్ టేబుల్ పైకి రావడంతో రాణా తన భోజనాన్ని మొదలుపెట్టాడు. కాసేపటికే తాను తింటున్న సాంబార్ రైస్‌లో పురుగులు కనిపించడంతో ఖంగుతిన్న రాణా వెంటనే హోటల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాడు.

హోటల్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు రాణా ఆర్డర్ చేసిన ఆహారాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జీఎస్.రాణా మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక భవన్ ఆవరణలో కొనసాగుతున్న హోటల్ కస్టమర్ల ఆరోగ్య భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదని, దేశ వ్యాప్తంగా పర్యాటకులు వచ్చి పోతుండే ప్రదేశంలో ఇటువంటి ఆహార నాణ్యతా లోపాలు తలెత్తడం దురదృష్టకరమన్నారు.






# వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, 17 జనవరి (క్రాంతిన్యూస్ ):** వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు. ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని, కష్టపడి, మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని, ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని, స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు 2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, 1977 లో 546 ఎకరాలకు అర్బన్ పార్క్ నోటిఫికేషన్ జరిగిందని అనంతరం భూ పోరాటంలో భాగంగా చాలా వరకు భూమి కోల్పోయామని, 2016లో మంత్రివర్యుల హయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాయింట్ సర్వే చేసి, దాదాపు 250 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం నుంచి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేస్తూ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నుంచి 3 కోట్లు మంజూరు చేసి ఇక్కడ బోటింగ్, సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోటి 28 లక్షల హరిత నిధి నుంచి పార్కుకు మంజూరు అయ్యాయని, ఇక్కడ జింకల పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారంలో 5 నుంచి 6 పాఠశాలల నుంచి విద్యార్థులు సందర్శనకు వస్తున్నారని అన్నారు.గతంలో నెలకు 50 నుంచి 60 వేల ఆదాయం వస్తే ప్రస్తుతం నెలకు 2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. పార్క్ వద్ద సోలార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, యోగా షెడ్ వద్ద కూడా రూఫ్ పై సోలార్ ప్యానేల్ ఏర్పాటు చేశామని అన్నారు.పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నివారణ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**ఖమ్మం, 17 జనవరి ( క్రాంతిన్యూస్ ):** టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎం. సతీష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకులు టి.ఎన్. జి.ఓ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా టి ఎన్ జీవో అడహక్ కమిటీ కన్వీనర్ ,టి.ఎన్. జి.ఓ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు, సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ రోజు ఖమ్మం జిల్లా టి.ఎన్. జీ.ఓ యూనియన్ కార్యాలయం లో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ మరియు కస్తూరి వెంకట్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్ కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శులుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, Sk రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్యా గంగవరపు బాలకృష్ణ, జడ్, ఎస్.జైపాల్ విజయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంల వణ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి మరియు వారికార్యదర్శి ఎండి ఫస్యుద్దిన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు, ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి.జె.ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి పి.ఆర్.టి.యు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగిరెడ్డి, ఎస్, విజయ్ ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్, ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామినేని భవాని, ఉల్లంగి పద్మ మొదలగువారు అభినందనలు తెలియజేసారు.

## అర్చరీ వీలు విద్యలో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన ఆర్డీఎఫ్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఆర్డీఎఫ్ ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్



**పర్వతగిరి, 17 జనవరి (క్రాంతిన్యూస్ ):** కల్లెడ ఆర్ డి ఎఫ్ అర్చరి అకాడమీ అధ్వర్యంలో 44 వా జూనియర్ జిల్లా స్థాయి పోటీలు జరిగినవి.ఇందులో వరంగల్ జిల్లా నుంచి 50 పోటీ దారులు పాల్గొన్నారు. వీరిలో ఆర్డీ ఎఫ్ అకాడమీ నుండి రికర్వ్ విభాగం లో 7 గురు బి గంగరాజు, సిఎచ్ త్రిశూల్, బి.భరత్, P అరవింద్, ఏ.వెంకటేష్ పి.విజయలక్ష్మి,యం.స్ఫూర్తి ఇండియన్ రౌండ్ కేటగిరీలో 9 మంది బి.ఆదర్శ్, బి వినయ్, ఎస్.రామ్ చరణ్, బి.మోహన్, బి అశ్విత్, జి.అవినాష్, బి.మానస, ఏ.ప్రసన్న, బి.త్రినాయని వీరూ ఎంపిక.కావటం జరిగింది వీరూ 19.01.2025 హైదరాబాద్ కొల్లూరు లో జరగబోయే జూనియర్ విలువిద్య రాష్ట్ర స్థాయి పోటిలో పాల్గొనబోతున్నారు అని ప్రిన్సిపాల్ అడెపు జనార్ధన్ తెలిపారు. ఈ అసందర్భంగా కోచ్ రేణు మండల్,వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు మరియు అధ్యాపక బృందం అబినందనలు తెలుపారు.

## రెండో రోజు దీపారాధన ఉత్సవాలు ముఖ్యఅతిథిగా వక్ఫ్ బోర్డ్ చైర్మన్



**పర్వతగిరి, 17 జనవరి (క్రాంతిన్యూస్ ):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రెండవ రోజు దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మీత్ ఉల్లా హుస్సేన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడుగు బిక్షపతి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, సూపరిండెంటెంట్ షేక్ ముంతాజ్ హుస్సేన్,మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. సర్వర్,కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, సారంగపాణి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు ముజావర్లు ఎండి గౌస్, ఎండి యాకుబ్ పాషా, ఎండి షాబీర్ పాషా, ఎండి ఖాజా పాషా దర్గా సిబ్బంది, అశేష భక్తజనం పాల్గొన్నారు.

## ప్రైవేట్ కాకుండా పేట్ల బురుజు ప్రభుత్వ ఆసుపత్రికి రండి సంతానం కలుగుతుంది: డాక్టర్ రజినీ రెడ్డి...




**హైదరాబాద్, 17 జనవరి (క్రాంతిన్యూస్ ):** సంతానం లేని దంపతులకురాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవేశపెట్టిన సంతాన సాఫల్య కేంద్రం ఐవిఎఫ్ సెంటర్ ద్వారా పేట్ల బురుజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ముగ్గురు మహిళలకు విజయవంతమైనట్లు ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రజిని రెడ్డి తెలిపారు ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం రోజు ఆమె విలేకరుల సమావేశంలో వివరించారు .. ఆస్పత్రిలోని సంతాన సాఫల్య కేంద్రం ఐ వి ఎఫ్ సెంటర్ కు 20 మంది పేర్లు నమోదు చేసుకోగా అందులో శంషాబాద్ ..నారాయణఖేడ్.హైదరాబాద్లోని పాతబస్తీకి చెందిన ముగ్గురు మహిళ..లకు మూడు నెలల చికిత్స అనంతరం విజయవంతమైనట్లు ఆమె వివరించారు. ... సంతానం లేని దంపతులు ప్రైవేట్ ఆస్పత్రులను కాకుండా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొంది ....సంతాన సాఫల్య కేంద్రం ఐవిఎఫ్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ..ఈ విజయవంతం వెనుక ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది కృషి ఎంతో ఉందని ఆమె అన్నారు ..ఈ సమావేశంలో ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ అమృతలక్ష్మి డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు...




# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం



**మొదటి పేజీ తరువాయి**

ఈ మంత్రుల కమిటీ వచ్చే కేబినెట్ భేటీలోగా భూముల అవకతవకలపై నివేదిక ఇవ్వాలని జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశించారు. సత్యసాయి, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో నిషేధిత జాబితా నుంచి భారీగా భూములు తొలగించినట్లు వెల్లడించారు.

### 63 అన్న క్యాంటీన్లు ఏర్పాటు

రాష్ట్రవ్యాప్తంగా మరో 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ఏర్పాటు కు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని ఆయన వివరించారు. విజయవాడ బ్యారెజ్ రైట్ సైడ్‌వాల్ నిర్మాణానికి రూ. 290 కోట్లు మంజూరికి కేబినెట్ ఆమోదం వ్యక్తం చేసిందన్నారు. ఇటీవల సేకరించిన ధాన్యానికి అవసరమయ్యే మరో రూ. 700 కోట్లు రుణాలను సేకరించడానికి ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ. 6,200 కోట్లు జమ చేశామని మంత్రి పేర్కొన్నారు.

రేపు రాష్ట్రానికి రానున్న అమిత్ షాకు ఘనస్వాగతం పలకాలని సమావేశం నిర్ణయించిం దన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనపై కేబినెట్ చర్చించి టారిఫ్‌ల తగ్గింపును మార్చి వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు చంద్రబాబు తెలిపారు.

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాల అమలుకు సిద్ధం కావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమవుతాయని సీఎం వెల్లడించారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీ చరిత్మాత్మక నిర్ణయం : చంద్రబాబు

అమరావతి :విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం రూ. 11,440 కోట్లతో ప్యాకేజీని ప్రకటించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్యాకేజీ చరిత్మాత్మక నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు, గనులశాఖ మంత్రి కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ అధికారికంగా ప్రకటనను విడుదల చేయడం పట్ల కేంద్ర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధాని, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలను అధిగమించేందుకు కేంద్ర ప్యాకేజీ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాటకు ప్యాకేజీ దోహదం చేస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు గమనిక..

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్‌కు ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పచ్చజెండా ఊపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగుల రేషనలైజేషన్ చేపట్టాలని ఇటీవలే సీఎం చంద్రబాబు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కొన్ని సచివాలయాల్లో సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. మరికొన్ని చోట్ల తక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రేషనలైజేషన్ చేపట్టాలని నిర్ణయించారు.

కనీసం 2500 మందికి ఒక సచివాలయం ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అలాగే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్, యాస్పిరేషనల్ సెక్రటరీలుగా వారిని విభజించాలని అధికారులు ప్రతిపాదించారు. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగం కింద గ్రామ సచివాలయంలో అయితే పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ, విద్య సహాయకులు, గ్రామ మహిళా పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. అదే వార్డు సచివాలయంలో అయితే వార్డు పరిపాలన కార్యదర్శి, సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శి, విద్య, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి ఉండేలా ప్రతిపాదనలు చేశారు.

ఇక రెండో విభాగమైన టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగం కింద గ్రామ సచివాలయంలో అయితే గ్రామ రెవెన్యూ అధికారి, ఏఎన్ఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వే సహాయకులు, ఎనర్జీ సహాయకుడు, వ్యవసాయ కార్యదర్శి, పశు సంవర్ధక కార్యదర్శి ఉంటారు. వార్డు సచివాలయంలో అయితే వార్డు రెవెన్యూ కార్యదర్శి, శానిటేషన్ కార్యదర్శి, ఎనర్జీ కార్యదర్శి, మౌలిక సదుపాయాల కల్పన కార్యదర్శి, ఆరోగ్య కార్యదర్శి, ప్లానింగ్ కార్యదర్శి ఉండేలా అధికారులు ప్రతిపాదనలు చేశారు. అలాగే వీరిని జనాభా ప్రాతిపదికన నియమించాలని అధికారులు ప్రతిపాదించారు. అలాగే సచివాలయ ఉద్యోగుల్లో టెక్నాలజీపై అవగాహన ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి యాస్పిరేషనల్ కార్యదర్శులుగా నియమించాలని ప్రతిపాదించారు.

# ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీ..

## సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలకు కొత్త చట్టం, సీఎం చంద్రబాబు ప్రకటన!



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అర్హతలను మార్చుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే.. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే అర్హత కల్పించేలా కొత్త చట్టం తీసుకువస్తామని తెలిపారు. ఇక నుంచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏ పథకం అమలు చేయాలన్నా కుటుంబం ఎంత పరిమాణం ఉంటుంది అనేది ప్రామాణికంగా తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. జనాభా ఒకప్పుడు భారం అని.. కానీ ఇప్పుడు అది ఆస్తి అని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో జనాభా తగ్గే అవకాశాలు ఉన్నాయని.. అయితే ఇది చాలా ప్రమాదకరమని ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో జనాభా పెంచేందుకు.. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అర్హతకు సంబంధించిన చట్టం తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంతకుముందు జనాభాను నియంత్రించాలని ప్రోత్సాహకాలు ఇచ్చేవాళ్లమని పేర్కొన్న చంద్రబాబు.. ఇప్పుడు జనాభా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఒక కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఉంటే గరిష్ఠంగా 25 కిలోల బియ్యం ఇచ్చేవాళ్లమని.. అంతకంటే ఎక్కువ ఉన్నా.. 25 కిలోలకు మించి ఇచ్చేవాళ్లం కాదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలు ఉంటే అనర్హులుగా గుర్తిస్తూ చట్టం తెచ్చామని గుర్తు చేశారుఅయితే అదంతా అప్పటి పరిస్థితి అని.. కానీ ఇప్పుడు జనాభా పెంచాలని. అందుకే ఇప్పుడు కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అర్హత కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ జనా భా 2026లో 5.38 కోట్లు ఉంటుందని అంచనాలు ఉన్నాయని పేర్కొన్న చంద్రబాబు.. 2031 వరకు ఆ సంఖ్య 5.42 కోట్లకు పెరుగుతుందని.. ఆ తర్వాత 2036లో 5.44 కోట్లకు చేరుతుందని చెప్పారు. అయితే 2041లో మాత్రం ఏపీ జనాభా 5.42 కోట్లకు తగ్గిపోయి.. అక్కడి నుంచి క్రమంగా తగ్గుతూ 2051 నాటికి 5.41 కోట్లకు చేరుతుందని చంద్రబాబు తెలిపారు.

ఇక 2026లో రాష్ట్రంలో ఒక జంటకు సగటున 1.51 మంది జన్మిస్తే (టోటల్ ఫెర్టిలిటీ రేట్–టీఎఫ్ఆర్).. అదే 2051 నాటికి 1.07కి తగ్గిపోతుందని అంచనాలు చెబుతున్నాయని చంద్రబాబు గణాంకాలు వివరించారు. ఇది చాలా ప్రమాదకరం అని.. ఒక జంటకు సగటున 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే.. జనాభా స్థిరంగా ఉంటుందని తెలిపారు. మనకు జనాభానే ఆస్తి అని తెలిపిన చంద్రబాబు.. సంపాదన మీద పడి జనాభా పెంచడాన్ని మర్చిపోతే.. ఆ సంపద ఎవరికి ఇవ్వాలో తెలియదని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెద్ద పెద్ద ఎయిర్‌పోర్టులు, విశాలమైన రోడ్లు ఉంటాయి కానీ వాటిని వాడుకునేందుకు మనుషులే ఉండరని చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌పై విచారణకు ఆదేశం




సీనియర్ ఐపీఎస్ అధికారి, సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సునీల్ కుమార్‌పై వచ్చిన అభియోగాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణ అథారిటీని ఏర్పాటు చేసింది. ఈ అథారిటీలో ఏపీ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తాలను సభ్యులుగా నియమించారు. సునీల్ కుమార్ మీద వచ్చిన అభియోగాలపై వీలైనంత త్వరగా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఏసీబీ డీజీకి లేఖ రాశారు. ప్రైవేట్ టెక్నాలజీస్ కాంట్రాక్ట్ నిధుల మళ్లింపులో సునీల్ కుమార్ ప్రమేయం ఉందని రఘురామకృష్ణరాజు ఆరోపించారు. నకిలీ ఖాతాలకు రూ.75 లక్షలు మళ్లించారని రఘురామకృష్ణరాజు ఆరోపిస్తూ ఏసీబీ డీజీకి లేఖ రాశారు. మిగతా డబ్బు ఇవ్వాలని సునీల్ కుమార్ బెదిరించినట్లు రఘురామ ఆరోపించారు. అగ్రిగోల్డ్ కేసులో సునీల్ కుమార్ బెదిరింపులకు పాల్పడ్డారని.. రఘురామ లేఖలో ఆరోపించారు. అలాగే తులసిబాబుతో కలిసి సునీల్ కుమార్ నిధుల దుర్వినియోగం చేశారంటూ ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ చేసి సునీల్ కుమార్ మీద చర్యలు తీసుకోవాలని రఘురామకృష్ణరాజు ఏసీబీ డీజీకి రాసిన లేఖలో కోరారు.

మరోవైపు సునీల్ కుమార్ మీద రఘురామకృష్ణరాజు ఢిల్లీ స్థాయిలో కూడా ఫిర్యాదులు చేశారు. కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ కుమార్ మీద రఘురామకృష్ణరాజు ఆరోపణలు చేశారు. పలు అంశాలలోనూ సునీల్ కుమార్ మీద ఆరోపణలు, అభియోగాలు చేశారు. ఈ నేపథ్యంలో సునీల్ కుమార్ మీద వచ్చిన అభియోగాలపై విచారణ జరిపి వాస్తవాలు వెలుగు తీసేందుకు ఏపీ ప్రభుత్వం అథారిటీని ఏర్పాటు చేసింది. ఈ అథారిటీలో ఆర్పీ సిసోడియా, హరీష్ కుమార్ గుప్తాలను నియమించింది. వీరు విచారణ చేసి.. నివేదిక సమర్పించిన తర్వాత ప్రభుత్వం రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే ఐపీఎస్ అధికారి మీద విచారణ అథారిటీని ఏర్పాటు చేయటం మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సాగరతీరం విశాఖ..

## మరింత అందాన్ని, సౌకర్యాలను సంతరించుకోనుంది.



అద్భుతమైన సాగరతీరం, పర్యాటక ప్రాంతాలతో విశాఖపట్నం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. అలాగే పలు కీలక ప్రాజెక్టులకు కూడా విశాఖపట్నం కేంద్ర బిందువుగా మారింది. టీసీఎస్, లులూ వంటి సంస్థలతో పాటుగా మరిన్ని కంపెనీలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో ఇటు పర్యాటకంగానే కాకుండా.. అటు పారిశ్రామిక రంగంలోనూ వైజాగ్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదే పదే చెప్తోంది. మరోవైపు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగానే విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ సైతం కొత్త ప్రాజెక్టులు చేపట్టింది. వీటిని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతోంది.

వీఎంఆర్డీఏ చేపట్టిన ప్రాజెక్టుల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది.. మల్టీ లెవల్ కార్ పార్కింగ్. 80 కోట్ల రూపాయల వ్యయంతో ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టు చేపట్టారు. విశాఖపట్నంలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఫెసిలిటీ నిర్మాణానికి పూనుకున్నారు. 11 అంతస్తులో ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణం చేపట్టారు. ఇందులో ఆరు అంతస్తులను పార్కింగ్ కోసం కేటాయించారు. ఈ ఆరు అంతస్తుల పార్కింగ్ స్థలంలో 600 కార్లు, 800 ద్విచక్రవాహనాలను ఒకేసారి పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేసారు. అలాగే మిగతా ఐదు అంతస్తులను ఐటీ, ఇతరత్రా కంపెనీలకు కేటాయించాలని నిర్ణయించారు.

మరోవైపు విశాఖ వచ్చే పర్యాటకులను ఆకర్షించే మరో ప్రాంతం కైలాసగిరి. ఇక్కడ గ్లాస్ స్కై వాక్ నిర్మించాలని వీఎంఆర్డీఏ సంకల్పించింది. ఐదు కోట్ల వ్యయంతో కైలాసగిరి గ్లాస్ స్కైవాక్ నిర్మాణం చేపట్టారు. కైలాసగిరిపై పర్యాటకులకు సరికొత్త అనుభూతి పంచేందుకు దీనిని ఏర్పాటు చేస్తున్నారు. 100 మీటర్ల మేర ఈ గ్లాస్ స్కైవాక్ మీద పర్యాటకులు నడిచే విధంగా దీని నిర్మాణం జరుగుతోంది. ఇక ఇప్పటికే స్కైసైక్లింగ్, జిప్ లైనర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అలాగే మరో రూ. 5 కోట్ల వ్యయంతో విశాఖపట్నం బీచ్ రోడ్డులో యుద్ధ హెలికాప్టర్‌ను మ్యూజియం తరహాలో మారుస్తున్నారు. సీహారియర్ మ్యూజియానికి సమీపంలో నేవీకి చెందిన యూహెచ్–3హెచ్ యుద్ధ హెలికాప్టర్‌ను మ్యూజియం తరహాలో మారుస్తున్నారు. వీటితో పాటుగా రూ.500 కోట్లతో రుషికొండ వద్ద అర్బన్ హేబిటేట్ సెంటర్, రూ.8 కోట్లతో బీచ్ రోడ్డులో ఓషన్ డెక్ వంటి ప్రాజెక్టులకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు.

## ఇలాంటి తప్పు మరోసారి జరగకుండా చూస్తాం..

# క్షమించండి

### : నారా లోకేష్



విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి సంబంధించి నెట్టింట ఓ వీడియో వైరల్ అవుతోంది. కొంతమంది భక్తులు ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను ట్యాగ్ చేశారు. అలాగే ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే నారా లోకేష్.. ఈ సమస్యపై తక్షణమే స్పందిస్తారని, పరిష్కారం చూపిస్తారనే ఉద్దేశంతో కొంతమంది ఎక్స్ యూజర్లు.. ఈ వీడియోను తమ ఎక్స్ అకౌంట్ ద్వారా నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో యూజర్ల ట్వీట్‌కు నారా లోకేష్ స్పందించారు. వారికి క్షమాపణలు చెప్పారు.

అసలు వివరాల్లోకి వెళ్తే.. ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి నిత్యం జనం భారీగా తరలివస్తుంటారు. అయితే దుర్గ గుడిలో తాగునీటి సమస్య ఉందంటూ.. ఈ విషయాన్ని కొంతమంది భక్తులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలోని ప్రసాదం కౌంటర్ వద్ద తాగునీరు అందుబాటులో లేదని.. నిర్వహణ కూడా సరిగా లేదంటూ నారా లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా అందుకు జత చేశారు. అసలు విజయవాడ దుర్గ గుడికి ఈవో ఉన్నారా అంటూ భక్తులు ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితిని చూడటం చాలా దురదృష్టకరమని పేర్కొంటూ.. దీనిపై చర్యలు తీసుకోవాలని నారా లోకేష్‌ను కోరారు.

మంత్రి నారా లోకేష్ ఈ ట్వీట్‌కు స్పందించారు. విజయవాడ దుర్గ గుడి భక్తులకు క్షమాపణలు చెప్పారు. తాగు నీటి సమస్యపై భక్తులందరికీ క్షమాపణలు చెప్తున్నానంటూ ట్వీట్ చేశారు. తాగు నీటి సమస్యను గుర్తించి ఇప్పటికే సంబంధిత శాఖకు తెలియజేశామని నారా లోకేష్ బదులిచ్చారు. ఇలాంటి తప్పులు మరోసారి జరగకుండా చూసుకుంటామంటూ హామీ ఇచ్చారు. మరోవైపు ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల ఫిర్యాదులు, వినతుల పరిష్కారానికి కృషి చేస్తుంటారు నారా లోకేష్. అలాగే ఆన్ లైన్‌లోనూ యాక్టివ్‌గా ఉంటూ తన దృష్టికి వచ్చే సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ క్రమంలోనే వివిధ సమస్యలను నెటిజన్లు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువస్తున్నారు. ఇక తన దృష్టికి వచ్చే సమస్యలపై సదరు శాఖ అధికారులను అప్రమత్తం చేస్తూ.. వాటి పరిష్కారానికి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ దుర్గ గుడిలో తాగునీటి సమస్యపైనా సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు.



KR TV మన క్రాంతి
శనివారం 18 జనవరి 2025

# హైదరాబాద్ లో సీఎంపీఎఫ్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , 17 జనవరి (క్రాంతిన్యూస్ ): కోల్ మైన్స్ ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్వో) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ గుర్తుచేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు మిస్ నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎంపీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, డిడి.రామానందన్, రాకేశ్ కుమార్, ఆశీశ్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్)ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు. సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా తెలంగాణ మెడికల్ , హెల్త్ ఫోరమ్ ములుగు జిల్లా ఎన్నికలు.

### అధ్యక్షులుగా వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కార్యదర్శిగా సిహెచ్. భాస్కర్




ములుగు జిల్లా ప్రతినిధి, 17 జనవరి (క్రాంతిన్యూస్ )టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో తెలంగాణ మెడికల్ , హెల్త్ ఫోరం ఎన్నికలు టిఎన్జీవోస్ భవన్ ములుగు నందు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరమ్ అధ్యక్షులుగా వి. ఉదయ్ కుమార్ రెడ్డి కార్యదర్శిగా సిహెచ్. భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వి సదానందం కోశాధికారి, పి భూపాల్ రెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్, జె. దేవేందర్, ఎస్ .భాస్కర్, షమా పర్వీన్ వైస్ ప్రెసిడెంట్స్, డి.రవి, బి .వెంకన్న, జి .పద్మావతి జాయింట్ సెక్రెటరీలు, బి . హరిహరనాథ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,పి. నర్సింగరావు స్పోర్ట్స్ సెక్రటరీ,ఎం .రాజయ్య కల్చరల్ సెక్రటరీ,కే .మహేష్ ఆఫీస్ సెక్రటరీ, ఎన్. శ్రీకర్, బి. రంజిత్, ఎస్. శ్యాంసుందర్, ఏం. రవళి, ఐ. అశోక్ కుమార్ ఈసీ మెంబర్స్ గా ఎన్నుకోబడినారు. జిల్లా అధ్యక్షులు పోలురాజు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి టీఎన్జీవో భవన్లో సభ్యులందరితో మాట్లాడుతూ ఫోరం యొక్క సమస్యలన్నీ తమ దృష్టికి తీసుకురావాలని, కేంద్ర కమిటీ సహకారంతో అన్ని త్వరగా పరిష్కారమయ్యేలాగా సహకరిస్తానని తెలిపారు.

# సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

### దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్



కొమరం భీం ఆసిఫాబాద్, 17 జనవరి (క్రాంతిన్యూస్ ): బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పుణ్యక్షేత్రం, బాసరలో ఫిబ్రవరి 16న జరిగే జయంతి వేడుకలను ప్రతి బంజారా బిడ్డ హాజరై విజయవంతం చేయాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు బంజారాల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు..!

# ఫంక్షన్ హాల్ లో అగ్నిప్రమాదం - భారీ ఆస్తి నష్టం



పినపాక,17జనవరి (క్రాంతిన్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులోని జీవీఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఆకస్మాత్తుగా ఒకేసారి మంటలు వ్యాపించాయని చెప్పారు. దీనితో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలు ఆర్పడంతో అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.35 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు రెవెన్యూ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మార్పీఎస్ చల్లగరిగ గ్రామ కమిటీ ఎన్నిక...!

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డేశంకర్..



చిట్యాల, 17 జనవరి (క్రాంతిన్యూస్ ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశమునకు చిట్యాల మండల అధ్యక్షులు దొడ్డె శంకర్ మాదిగ సమావేశమునకు హాజరై మాట్లాడుతూ లక్ష డప్పులు వేయి గొంతులు ఫిబ్రవరి 7 చలో హైదరాబాదు కార్యక్రమం విజయవంతం చేయాలని అలాగే మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీలు వేయడం జరుగుతుందని ఎన్నికైన వారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం ఏబిసిడి వర్గీకరణ కోసంసైనికుల వలే ఉద్యమం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులుగా దూడపాక రాజు, ఉపాధ్యక్షులుగా కోడెపాక సంతోష్, ప్రధాన కార్యదర్శిగా దూడపాక దివాకర్, రాజేందర్ సంయుక్త కార్యదర్శిగా ఓరుగంటి నగేష్ ,కోశాధికారి సిరి పెల్లి శ్రావణ్ నోముల రాజేందర్, ప్రచార కార్యదర్శి సోమిడిప్రభుదాస్, గౌరవ అధ్యక్షులుగా నోముల శివశంకర్, ముఖ్య సలహాదారులుగా సిరిపెల్లి సారయ్య, నోముల రాజయ్య, సోమిడి మొగిలి ,మామిడి లింగయ్యలను ఎక్కగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ జేరి పోతుల ఓదెలు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి మొగిలి నేచర్ నాయకులు నోముల నాగరాజు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ దంపతులు....



చిట్యాల, 17 జనవరి (క్రాంతిన్యూస్ ) : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శు క్రవారం ఉదయం 10 గంటల సమయంలో వీఐపీ బ్రేక్ దర్శనంలో జయశంకర్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు- పద్మ దంపతులు ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ అధికారులు అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు దర్శనం అనంతరం ఎమ్మెల్యే దంపతులకు అర్చ కులు వేదాశీర్వచనమండపంలో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పేద విద్యార్థికి దొంతి అవియుక్త్ రెడ్డి అండ...

### రూ.55 వేల 990ల్యాప్ ట్యాప్ అందజేత..



నెక్కొండ, 17 జనవరి (క్రాంతిన్యూస్ ): పేద విద్యార్థికి యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి అండగా నిలిచారు..ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి రూ.55 వేల 990 విలువ గల ల్యాప్ ట్యాప్ అందజేసి మనోధైర్యాన్ని కల్పించాడు.వివరాల్లోకి వెళ్తే బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన సన్నీ సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ తాడిపెల్లి గూడెం ఎన్ఐటి లో చదువుతున్నాడు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంతెన సన్నీ తండ్రి ప్రబుదాస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని చెప్పగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మనోధైర్యాన్ని కల్పించారు.తన కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డితో ల్యాప్ టాప్ అందచేశారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ నాకు అండగా నిలిచిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి యువ నాయకుడు అవియుక్త్ రెడ్డి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాధవత్ రాజేందర్ కొర్ర మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో సమావేశమైన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, 17 జనవరి (క్రాంతిన్యూస్):ఖైరతాబాద్ లోని హెచ్ఎం.డబ్ల్యు. ఎస్. ఎస్. బి ఎండి అశోక్ రెడ్డి గారిని చర్లపల్లి డివిజన్ లోని డెక్కన్ కాలనీ, నేతాజీ నగర్, గణేష్ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్ రెడ్డి నగర్, వి ఎన్ రెడ్డి నగర్, బి ఎన్ రెడ్డి, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, ఐజి కాలనీ, హనుమాన్ కాలనీ, చక్రీపురం, పలు కాలనీ లోని ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కోరుతూ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతి పత్రాన్ని అందజేశారు.అలాగే అశోక్ రెడ్డి చొరవతో ప్రివెంటింగ్ డీసెల్టింగ్ వర్క్ వలన యు జి డి పైపులోని మట్టి పొడుకలను ముందుగానే తొలగించి ప్రజలకు ఇబ్బంది కలకుండా చేస్తున్నందుకు మరియు ప్రజా ప్రతినిధులకు భారం తగించినందుకు కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు

# ఆరోగ్య క్రాంతి



## మీ లివర్ డేంజర్‌లో ఉంటే శరీరం ఇలాంటి సంకేతాలనే ఇస్తుంది

హెల్త్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ): అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా కాలేయ సంబంధిత సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి.. వాటిలో ఒకటి ఫ్యాటీ లివర్ సమస్య. కాలేయంలో కొవ్వు పరిమాణం పెరిగినప్పుడు ఫ్యాటీ లివర్ సమస్య ఏర్పడుతుంది. ఫ్యాటీ లివర్‌కు సకాలంలో చికిత్స అందకపోతే లివర్ ఫైబ్రోసిస్, సిర్రోసిస్, లివర్ క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఫ్యాటీ లివర్ అనేది క్రమంగా పెరిగే సమస్య.. చాలా మంది ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. దీనివల్ల వారి ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యకు సకాలంలో వైద్యం అందడం లేదని, దీంతో ఇది తీవ్రమైనదిగా మారుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌ల ప్రకారం.. ఈ లక్షణాల ద్వారా మీరు ఇంట్లోనే మీ ఫ్యాటీ లివర్ గురించి తెలుసుకోవచ్చు. ఫ్యాటీ లివర్ లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసుకుందాం..

బొడ్డు దగ్గర కొవ్వు చేరడం ( బెల్లీ ఫ్యాట్): పొట్ట మధ్యలో భారీగా కొవ్వు పేరుకుపోవడం ఫ్యాటీ లివర్ లక్షణం. ఇన్సులిన్ రెసిస్టెన్స్ కారణంగా, కొవ్వుతో పాటు, కడుపు మధ్యలో నల్లటి చారలు కూడా ఏర్పడతాయి.. ఇది కొవ్వు కాలేయానికి సంకేతం

**అలసట లేదా నీరసం:** మీరు చాలా కాలం పాటు అలసిపోయినట్లు అనిపిస్తే, అది కొవ్వు కాలేయానికి సంకేతం కావచ్చు.. ఎందుకంటే కాలేయం పోషకాలను ప్రాసెస్ చేయడంలో, శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాలేయంలో కొవ్వు పేరుకుపోయినప్పుడు, అది సరిగ్గా పనిచేయదు. శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం మొదలవుతుంది.. దీని వల్ల అలసటతోపాటు శక్తి తగ్గుతుంది.

**కుడి పక్కటెముక కింద నొప్పి:** కుడి పక్కటెముక కింద నొప్పి లేదా అసౌకర్యం కాలేయ వాపునకు సంకేతం కావచ్చు. కుడి పక్కటెముకలో నొప్పిని విస్మరించవద్దు.. వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి మిమ్మల్ని మీరు తనిఖీ చేసుకోండి.

చర్మ సంబంధిత సమస్యలు: ఫ్యాటీ లివర్‌తో సంబంధం ఉన్న ఇన్సులిన్ నిరోధకత కారణంగా ముఖంపై మొటిమలు కనిపిస్తాయి. అదే సమయంలో, ముఖం గ్లో కూడా తగ్గుతుంది.. చర్మం నల్లగా మారుతుంది. ఇది చర్మంతో పాటు, జుట్టును కూడా ప్రభావితం చేస్తుంది. అధికంగా జుట్టు రాలడం కూడా కొవ్వు కాలేయానికి సంకేతం

**వికారం – ఆకలి లేకపోవడం:** వికారం, ఆకలి లేకపోవడం కూడా ఫ్యాటీ లివర్ లక్షణాలు కావచ్చు. మీరు ఈ లక్షణాలను గమనించినట్లయితే, మీరు వెంటనే వైద్యుని వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. కొవ్వు కాలేయం చికిత్స ఔషధం.. ఆహారం సహాయంతో దీని నుంచి బయట పడొచ్చు.

## మిమ్మల్ని మొటిమలు ఎక్కడ వదలట్లేదా

హెల్త్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్):ముఖం మీద మొటిమలతో ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారు. అయితే, వీపు మీద మొటిమలతో కూడా కొందరు అవస్థ పడుతుంటారు. మరి, ఈ పరిస్థితికి కారణమేంటి? అసలు వీపు మీద మొటిమలు, కురుపులు రావడమేంటి? అనే ప్రశ్నలకు నిపుణులు సమాధానాలు ఇస్తున్నారు. ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలో కూడా సూచిస్తున్నారు.బయట తిరిగి వచ్చిన వారు, అలాగే వర్కవుట్స్ పూర్తి చేసిన వారు వెంటనే స్నానం చేయకపోవడం వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే వెంటనే స్నానం చేయాలని సూచిస్తున్నారు. స్నానం వల్ల చెమట పూర్తిగా తొలగిపోయి, పొక్కులు ఏర్పడకుండా జాగ్రత్తపడొచ్చని సూచిస్తున్నారు.వీపు సరిగా రుద్దుకోకపోయినా సమస్య వస్తుంది. చాలా మందికి వీపు సరిగా అందదు. దీంతో పైపైన క్లీన్ చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల పేరుకుపోయిన జిడ్డుదనం, మురికి కారణంగా పొక్కులు, మొటిమల సమస్య తలెత్తుతుంది. అందువల్ల వీపును చక్కగా స్క్రబ్ చేసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. మీ చర్మతత్వాన్ని బట్టి స్క్రబ్బర్‌ను ఎంచుకోవాలని చెబుతున్నారు.



**ఆయిల్‌తో మసాజ్ :**

టీట్రీ ఆయిల్ తో మర్దనా చేసుకోవడం వల్ల పలు రకాల చర్మ సమస్యలు దూరమవుతాయి. అందువల్ల తరచూ వీపును మసాజ్ చేసుకోవాలి. అదేవిధంగా టీట్రీ ఆయిల్ తో తయారైన లోషన్స్, క్లెన్సర్స్, క్రీములు వాడినా ఫలితం బాగుంటుందని సూచిస్తున్నారు.

**సన్ స్క్రీన్ :**

ఎక్కువ మంది ముఖానికి మాత్రమే సన్ స్క్రీన్ అప్లై చేస్తుంటారు. కానీ.. వీపుకీ ఇది అవసరమేనట. కాలుష్యం, దుమ్ము కారణంగా మూసుకుపోయిన చర్మ రంధ్రాలను ఇది తెరిచేలా చేస్తుందని చెబుతున్నారు. తద్వారా చర్మ కణాలు శుభ్రపడతాయని, మొటిమల సమస్య ఉండదని అంటున్నారు. అయితే, ఆయిల్ లేని సన్‌స్క్రీన్ లోషన్స్ సెలక్ట్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

వీపుపై కురుపులు, మొటిమలు పెరగడానికి గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఫుడ్ కూడా కారణమవుతుందట. అందువల్ల GI తక్కువగా ఉండే కూరగాయలు, తృణధాన్యాలు, ఫ్రూట్స్ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు.మహిళల్లో లూజ్ హెయిర్ స్టైల్ ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్. చూడ్డానికి బాగుంటుంది కానీ, దీనివల్ల కూడా వీపు మీద మొటిమలు వచ్చే ఛాన్స్ ఎక్కువట. జుట్టు వెంట్రుకల్లో ఉండే ఆయిల్స్ వీపు చర్మానికి అంటుకోవడమే కారణమని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల జుట్టు విరబోసుకోకుండా పోనీ టెయిల్, ఆయిల్ పెట్టుకున్నప్పుడు బన్ హెయిర్‌స్టైల్ వంటివి ఎంచుకోవడం మంచిదని అంటున్నారు. వీటితోపాటు మెంటల్ ప్రెజర్ వల్ల కూడా వీపు మీద మొటిమలు రావొచ్చుట. ఆందోళన కారణంగా శరీరంలో హార్మోన్స్ బ్యాలెన్స్ తప్పుతాయి. ఫలితంగా వీపు మీద కురుపులు వచ్చే ఛాన్స్ ఉంటుందని చెబుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి పోషకాహారం తీసుకుంటూ వ్యాయామాలు, యోగా, మెడిటేషన్ వంటివి చేయాలని సూచిస్తున్నారు. ఇన్ని చేసినా సమస్య తగ్గకపోతే వెంటనే వైద్య నిపుణుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు.

## ఈ లక్షణాలు రాత్రి పూట కన్పిస్తే డయాబెటిస్ బారిన పడ్డట్లేనా ..

హెల్త్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ):ప్రస్తుత కాలంలో డయాబెటిస్ అనేది అతి పెద్ద ముప్పుగా మారింది. డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారితో బాధపడుతున్నారు. డయాబెటిస్ వచ్చిన వారి రక్తంలో షుగర్ లెవల్స్ హెచ్చు తగ్గులకు గురవుతాయి. దీంతో శరీర కణాలకు శక్తి అందక అలసటగా అనిపిస్తుంది. డయాబెటిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఒక్కసారి వచ్చిందంటే, జీవితాంతం చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునే ప్రయత్నాలు చేయాలి. అయితే జీవన శైలి మార్పులు, చిన్నపాటి ఆహారపు అలవాట్లు పాటిస్తే వ్యాధి సోకే ముప్పు తగ్గుతుందని వైద్యులు సూచిస్తున్నారు. డయాబెటిస్ ప్రారంభంలో లక్షణాలు చాలా తేలికపాటివి. వీటిని చాలా మంది గుర్తించలేరు. డయాబెటిస్ పెరిగినప్పుడు మాత్రమే గుర్తిస్తారు. సాధారణంగా మధుమేహం లక్షణాలు తెలియవు. అయితే రాత్రి నిద్రిస్తున్నప్పుడు మధుమేహానికి సంబంధించిన కొన్ని ప్రత్యేక సంకేతాలు కనిపిస్తాయని మీకు తెలుసా? ఈ లక్షణాల్ని సరైన సమయంలో గుర్తిస్తే వాటిని కంట్రోల్ చేయవచ్చంటున్నారు నిపుణులు. ఆ లక్షణాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

**డయాబెటిస్ లక్షణాలు రాత్రిపూట ఎందుకు కనిపిస్తాయి?**

నిద్రించే సమయంలో మన శరీరం విశ్రాంతి తీసుకుంటుంది. దీంతో హార్మోన్ స్థాయిలు మారుతూ ఉంటాయి. డయాబెటిస్ ఉన్నప్పుడు శరీరానికి సరైన మోతాదులో ఇన్సులిన్ అందదు. దీంతో రాత్రిపూట రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడానికి లేదా తగ్గడానికి ఇది కారణమవుతుంది. దీంతో లక్షణాలు కపిస్తాయని



నిపుణులు చెబుతున్నారు. ఆ లక్షణాలేంటో ఓ లుక్కేద్దాం.

**అతిగా దాహం :** తరచుగా మూత్రవిసర్జన కారణంగా.. శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. దీంతో.. అధిక దాహం వేస్తుంది. ఇలాంటి వాళ్లు రాత్రి పూట నీళ్లు పదే పదే తాగుతారు. ఈ లక్షణం కూడా డయాబెటిస్‌ను సూచిస్తుంది.

**అలసట, బలహీనత :** అధిక రక్తంలో చక్కెర స్థాయిల కారణంగా, కణాలు తగినంత శక్తిని పొందవు. దీంతో శరీరం అంతటా అలసట, బలహీనమైన అనుభూతికి దారితీస్తుంది. రాత్రి బాగా నిద్రపోయిన తర్వాత కూడా ఉదయం అలసటగా అనిపించడం డయాబెటిస్ లక్షణం అంటున్నారు నిపుణులు.

**అకస్మాత్తుగా బరువు తగ్గడం..**

డయాబెటిస్ ఉన్నప్పుడు శరీరం గ్లూకోజ్‌ను శక్తిగా మార్చదు. దీని కారణంగా, శరీరం శక్తి కోసం కొవ్వును బర్న్ చేస్తుంది. దీంతో అకస్మాత్తుగా బరువు తగ్గుతారు. ఇది కూడా డయాబెటిస్ ఒక లక్షణం.

**తరచుగా మూత్రవిసర్జన :**

రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడుయయ మూత్రపిండాలు మూత్రం ద్వారా అదనపు గ్లూకోజ్‌ను తొలగించడానికి ప్రయత్నిస్తాయి. దీంతో చాలా మంది మూత్ర విసర్జనకు ఎక్కువ సార్లు వెళ్తుంటారు. రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన చేయడం మధుమేహం యొక్క ప్రధాన సంకేతం.

**చెమటలు పట్టడం :** తక్కువ రక్త చక్కెర స్థాయిలు (హైపోగ్లైసీమియా) రాత్రి చెమటలకు కారణమవుతాయి. వణుకు, వేగవంతమైన హృదయ స్పందన, భ్రాంతి వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చు.

**కంటి చూపు మందగించడం..**

రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు కంటి చూపు మందగిస్తుంది. షుగర్ లెవల్స్ కంటి లెన్స్, రెటీనాను దెబ్బతీస్తాయి. దీంతో.. అస్పష్టమైన దృష్టి వంటి సమస్యలు వస్తాయి.

**నోరు పొడిబారడం..**

తరచుగా మూత్రవిసర్జన చేయడం వల్ల, నోటిలో లాలాజలం తగ్గుతుంది. దీని కారణంగా నోరు పొడిగా మారుతుంది. ఇది కూడా డయాబెటిస్ లక్షణం అంటున్నారు. ఇలా రాత్రి పూట జరిగితే జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

**దురద :** రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే చర్మంపై దురద కలుగుతుంది. పాదాలు, చేతులపై ఇలాంటి దురద లక్షణాలు కన్పించడం మంచిది కాదు. ఇది కూడా డయాబెటిస్‌కి సంకేతం.

**నెమ్మదిగా గాయం నయం :** అధిక రక్త చక్కెర స్థాయిలు రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయియ దీని కారణంగా గాయాలు నెమ్మదిగా నయం అవుతాయి. ఇది కూడా డయాబెటిస్ లక్షణం.

**తరచుగా అంటువ్యాధులు..**

అధిక రక్త చక్కెర స్థాయిలు రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి. దీంతో తరచుగా ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. వ్యాధుల ముప్పు పెరుగుతుంది. ఇది కూడా డయాబెటిస్ లక్షణాల్లో ఒకటని నిపుణులు చెబుతున్నారు.

# WPL 2025కు రంగం సిద్ధం- షెడ్యూల్ రిలీజ్? - WPL 2025

స్పోర్ట్స్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్ కంటే ముందే క్రికెట్ లవర్స్‌కు వినోదం పంచేందుకు డబ్ల్యూపీఎల్ సిద్ధం కానుంది. 2025 మహిళల ప్రీమియర్ లీగ్‌కు సంబంధించిన షెడ్యూల్ రిలీజైంది. ఫిబ్రవరి 14న ఈ టోర్నీ ప్రారంభం కానుంది. మార్చి 15న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఓపెనింగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ తో ఢీ కొట్టనుంది.



ఈ టోర్నీకి నాలుగు నగరాలు వేదిక కానున్నాయి. ముంబయి, బెంగళూరు, వడోదర, లఖ్‌నవూ స్టేడియాల్లో మొత్తం 22 మ్యాచ్‌లు జరగనున్నాయి. అత్యధికంగా బెంగళూరు 8 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక ఫైనల్ మ్యాచ్‌కు ముంబయి వేదిక కానుంది. అన్ని మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతాయి.

కాగా, ఫిబ్రవరి 14న మ్యాచ్ ప్రారంభానికి ముందు ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. ఈ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. బాలీవుడ్‌కు సంబంధించిన సెలబ్రిటీలు ఓపెనింగ్ సెర్మనీలో పాల్గొని సందడి చేయనున్నారు. టైటిల్ కోసం మొత్తం 5 జట్లు టోర్నమెంట్‌లో పోటీపడనున్నాయి.

# 5 కిలోల బియ్యం, బ్రష్‌లు, సబ్బులు.. వాంఖడే గ్రౌండ్స్‌మెన్‌కు ఎంసీఏ బహుతులు



స్పోర్ట్స్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ):ప్రపంచ క్రికెట్‌లో అత్యంత సంపన్న బోర్డు బీసీసీఐ కాగా రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్‌ల పరంగా చూస్తే ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ)ది ప్రత్యేక స్థానం. దేశవాళీలో ముంబై జట్టుకు, అక్కడి ఆటగాళ్లకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. సంపాదనపరంగా ఎంసీఏకు ఆదాయం తక్కువేమీ కాదు. ఇటీవలే ఎంసీఏ ప్రఖ్యాత వాంఖడే క్రికెట్ మైదానం స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా.. స్టేడియం నిర్వహణను చూసుకునే గ్రౌండ్ సిబ్బందికి 'సత్కారం' పేరుతోఎంసీఏ ఇచ్చిన బహుమతులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.'జంబో గిఫ్ట్ హ్యాంపర్' పేరిట 178 మంది వాంఖడే సిబ్బందికి ఎంసీఏ పంపిణీ చేసిన ఆ కిట్‌లో.. ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల పప్పు, ఒక టీ షర్ట్, తువ్వాలు, పెన్నులు, సబ్బులు, కొబ్బరి నూనె, దువ్వెన, టూత్ బ్రష్, పేస్ట్, గొడుగు, బెడ్‌షీట్ వంటి కిరాణా కొట్టు సామాన్లున్నాయి. ఇది చూసిన సిబ్బంది అవాక్కై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# క్వార్టర్స్‌కు సింధు, కిరణ్



స్పోర్ట్స్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ):ఇటీవలే వివాహ బంధంలోకి అడుగిడిన స్టార్ షట్లర్ పీవీ సింధు.. పెండ్లి తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలో అదరగొడుతోంది. ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఓపెన్‌లో ఆమె క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. సింధుతో పాటు పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి, భారత స్టార్ జోడీ సాత్విక్-చిరాగ్ సైతం క్వార్టర్స్ బెర్తును ఖాయం చేసుకున్నారు. గురువారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు.. 21-15, 21-13తో జపాన్ అమ్మాయి మనామి సుయిజును ఓడించింది.మరోవైపు కిరణ్ 22-20, 21-13తో అలెక్స్‌ను ఓడించి క్వార్టర్స్ చేరుకున్నాడు. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ 20-22, 21-14, 21-16తో ఒకమురి-మిసుహాషి (జపాన్)ను ఓడించింది.

# ఖేల్‌రత్న పురస్కారాలు వేడుకలో మెరిసిన ఛాంపియన్స్!



స్పోర్ట్స్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ): ప్రతిష్టాత్మక మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. దిల్లీ వేదికగా జరిగిన ఈ వేడుకల్లో అవార్డు గ్రహీతలైన అథ్లెట్స్ పాల్గొని సందడి చేశారు. హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, చెస్ విభాగంలో డి.గుకేశ్, షూటింగ్ విభాగంలో మను బాకర్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పారా అథ్లెట్ జివాంజీ దీప్తి, జ్యోతి యర్రాజీ కూడా ఖేల్ రత్న అవార్డులు అందుకున్నారు. ఇక వీరితో పాటు మరో 32 మంది అర్జున, ఐదుగురు అథ్లెట్లు ద్రోణాచార్య పురస్కారాలు అందుకున్నారు. లైఫ్‌టైమ్ కేటగిరీలో బ్యాడ్మింటన్ స్టార్ మురళీధరన్, ఫుట్‌బాల్ ప్లేయర్ అర్మాండో ఆగ్నెలో కొలాకో రాష్ట్రపతి చేతుల మీద ఈ అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు.

**అర్జున అవార్డు అందుకున్న అథ్లెట్స్ :**

అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతూ (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), సలీమా(హాకీ), వంతిక అగర్వాల్(చెస్), అభిషేక్ (హాకీ), అభయ్ సింగ్(స్క్వాష్), సంజయ్(హాకీ), హర్మన్‌ప్రీత్ సింగ్(హాకీ), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్), స్వప్నిల్ సురేశ్ కుసాలే(షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), సుఖ్‌జీత్ సింగ్(హాకీ), అమన్ (రెజ్లింగ్).

**అర్జున అవార్డు అందుకున్న పారా అథ్లెట్స్ :**

రాకేశ్ కుమార్(పారా ఆర్చర్), సిమ్రాన్(పారా అథ్లెటిక్స్), మనీశా రాందాస్(పారా బ్యాడ్మింటన్), ప్రీతి పాల్(పారా అథ్లెటిక్స్), హెచ్. హొకాటో(పారా అథ్లెటిక్స్), అజీత్‌సింగ్(పారా అథ్లెటిక్స్), సచిన్ సర్జేరావు ఖిలారి(పారా అథ్లెటిక్స్), ప్రణవ్(పారా అథ్లెటిక్స్), నిత్యశ్రీ సుమతి శివన్(పారా బ్యాడ్మింటన్), నవ్‌దీప్(పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్(పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్(పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్(పారా జూడో), మోనా అగర్వాల్(పారా షూటింగ్), రుబినా ఫ్రాన్సిస్(పారా షూటింగ్).

**ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు)**

సుభాశ్ రాణా (పారా షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్). అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్) మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్), సుచా సింగ్ (అథ్లెటిక్స్).

ఇదిలా ఉండగా, గతేడాది షమీతో పాటు చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్.వైశాలీ, పిస్టల్ షూటింగ్ సెన్సేషన్ ఈషా సింగ్, రెజ్లర్ అంతిమ్ పంఘాల్, బాక్సర్ మహమ్మద్ హుస్సాముద్దీన్, పారా ఆర్చర్ సీతల్ దేవీ అర్జున అవార్డు అందుకున్నారు. చెస్ క్రీడాకారుడు ప్రజ్ఞానందా కోచ్ ఆర్‌బీ రమేశ్ ద్రోణాచార్య పురస్కారాన్ని అందుకున్నారు.

# చరిత్ర సృష్టించిన విండీస్ దిగ్గజం



స్పోర్ట్స్ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ): వెస్టిండీస్ మాజీ క్రికెటర్ కీరన్ పొలార్డ్ మరో మైలురాయిని అందుకున్నాడు. టీ20 క్రికెట్ హిస్టరీలో 900 సిక్సర్లు బాదిన రెండో ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఎంఐ ఎమిరేట్స్ జట్టు తరఫున ఆడుతున్న పొలార్డ్, డెసెర్ట్ వైపర్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. 23 బంతులు ఎదుర్కొని 36 పరుగులు బాదాడు. అందులో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉండటం విశేషం.

**రెండో బ్యాటర్‌గా రికార్డు**

ఈ మూడు సిక్సర్లతో కలుపుకొని టీ20 క్రికెట్‌లో పొలార్డ్ సిక్సర్ల సంఖ్య 900 దాటింది. దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో లూకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి 900వ సిక్సర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు పొలార్డ్. దీంతో 900సిక్సర్లు కొట్టిన రెండో బ్యాటర్‌గా రికార్డుకెక్కాడు. అయితే అంతకంటే ముందు విండీస్ మాజీ దిగ్గజం క్రిస్ గేల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

**టీ20 క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్లు**

1. క్రిస్ గేల్ – 1056 సిక్సర్లు (455 ఇన్నింగ్స్ లు)
2. కీరన్ పొలార్డ్ – 901 సిక్సర్లు (614 ఇన్నింగ్ లు)
3. ఆండ్రూ రస్సెల్ – 727 సిక్సర్లు ( 456 ఇన్నింగ్స్ లు)
4. నికోలస్ పూరన్ – 592 సిక్సర్లు (351 ఇన్నింగ్స్ లు)
5. కోలిన్ మన్రో – 550 సిక్సర్లు (415 ఇన్నింగ్స్ లు)

**పొలార్డ్ కెరీర్**

కాగా, 2006లో పొలార్డ్ తన టీ20 కెరీర్ ను ప్రారంభించాడు. ఇప్పటివరకు అంతర్జాతీయ, దేశీయ లీగ్ ల్లో కలిపి మొత్తం 690 మ్యాచ్ లు ఆడి 901 సిక్సర్లు సాధించాడు. 31.23 సగటు, 150.38 స్ట్రైక్ రేట్ తో 13,429 పరుగులు చేశాడు. టీ20 ఫార్మాట్లో పొలార్డ్ ఒక సెంచరీ, 60 అర్ధ శతకాలు బాదాడు. అలాగే రెండుసార్లు విండీస్ టీ20 ప్రపంచకప్ విజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు పొలార్డ్. దేశవిదేశాల్లోని టీ20 లీగ్ ల్లో ఆడిన పొలార్డ్ తాను ప్రాతినిధ్యం వహించిన జట్లను ఛాంపియన్ గా నిలపడంలో వెన్నుదన్నుగా నిలిచాడు.




# ఇండియన్ 3" పై శంకర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

మూవీ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ):పాన్ ఇండియా లెవెల్లో తమదైన ముద్ర వేసుకున్న టాప్ మోస్ట్ దర్శకుల్లో శంకర్ అంటే తెలియని వారు ఎవరూ ఉండదు. తనదైన భారీ సినిమాలు, మెసేజ్ లతో శంకర్ ఎన్నో మరపురాని సినిమాలు అందించారు. అయితే ఇపుడు తన సినిమాలు అనుకున్న రేంజ్ లో హిట్ కావడం లేదు. రీసెంట్ గానే వచ్చిన చిత్రం "గేమ్ ఛేంజర్" కూడా చాలా నెగిటివిటీ చూడాల్సి వచ్చింది. అయితే ఈ సినిమా తర్వాత శంకర్ నుంచి ఉన్న మరో సినిమానే "ఇండియన్ 3".ఇది కూడా పార్ట్ 2 సక్సెస్ కాలేదు కానీ పార్ట్ 3 ని కూడా తీసుకొచ్చేస్తున్నారు. అయితే దీనిపై శంకర్ చేసిన



కామెంట్స్ ఇపుడు వైరల్ గా మారాయి. తన నెక్స్ట్ పని ఇండియన్ 3కి చేయాల్సి ఉందని. ఆ సినిమా షూటింగ్ దాదాపు అయిపోయింది, మేజర్ గా విఎఫ్ఎక్స్ పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అలాగే ఇదంతా అయ్యేసరికి మరో 6 నెలల సమయం అలా పడుతుంది అని ఆ తర్వాత థియేటర్స్ లో రిలీజ్ కి తీసుకొస్తామని శంకర్ క్లారిటీ ఇచ్చారు. దీనితో తన కామెంట్స్ ఇపుడు వైరల్ గా మారాయి.

# ఇక నాన్‌స్టాప్ నవ్వులే..

మూవీ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ :అజయ్ దేవ్‌గణ్ కథానాయకుడిగా పదమూడేళ్ల క్రితం



వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్' చిత్రం ప్రేక్షకులకు చక్కటి వినోదాన్ని పంచింది. రాజమౌళి 'మర్యాద రామన్న'కు రీమేక్ ఇది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'సన్నాఫ్ ఆఫ్ సర్దార్–2 ' రాబోతుంది. తొలిభాగంలో సోనాక్షి సిన్హా కథానాయికగా నటించగా సీక్వెల్‌లో ఆమె స్థానాన్ని మృణాల్ ఠాకూర్ భర్తీ చేస్తున్నది. సంజయ్‌దత్ మినహా సీక్వెల్‌లో అందరూ కొత్త తారలే కనిపిస్తారని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి కావొస్తున్నది.జూలై 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలున్నాయని, వాటికి తగ్గట్లుగా నాన్‌స్టాప్ కామెడీతో పాటు రోమాంచితమైన యాక్షన్ ఘట్టాలతో చిత్రాన్ని తీర్చిదిద్దామని దర్శకుడు విజయ్ కుమార్ అరోరా తెలిపారు. గత కొంతకాలంగా బాలీవుడ్‌లో మంచి బ్రేక్‌కోసం ఎదురుచూస్తున్న మృణాల్ ఠాకూర్ సైతం ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంది. తొలిసారి అజయ్‌దేవ్‌గణ్ సరసన నటించడం మరచిపోలేని అనుభూతినిస్తున్నదని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. ఈ చిత్రాన్ని జీ స్టూడియో స్, అజయ్‌దేవ్‌గణ్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తున్నాయి.

# తెలుగు సినిమాను చంపేయకండి : థమన్

మూవీ న్యూస్ , 17 జనవరి (క్రాంతిన్యూస్ )నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం డాకు మహరాజ్. బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మించాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాల తర్వాత హ్యాట్రిక్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు బాలయ్య. ఈ క్రమంలోనే చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్‌ను నిర్వహించింది.ఈ సక్సెస్ మీట్‌లో తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ సంగీత దర్శకుడు



థమన్ ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి.

నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు.

# వెంకటేష్ ప్రొడ్యూసర్స్ హీరో
# కష్టకాలంలో మాకు హిట్ వచ్చింది : దిల్ రాజు

మూవీ న్యూస్,17 జనవరి (క్రాంతిన్యూస్ ):దిల్ రాజుకి ఈ సంక్రాంతి అగ్ని పరీక్షలా మారింది.



జనవరి 10న భారీ బడ్జెట్‌తో తీసిన రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌ను దించాడు. శంకర్ ఆ సినిమాకు ఎంతలా ఖర్చు పెట్టించాడో అందరికీ తెలిసిందే. ఆ పెట్టిన ఖర్చుకు వచ్చిన టాక్‌కు సంబంధం లేకుండా పోయింది. ఆ తరువాత డాకు మహారాజ్ మూవీ వచ్చింది. ఆ చిత్రానికి మంచి టాకే వచ్చింది. కానీ కలెక్షన్లు మాత్రం అదిరిపోయే రేంజ్‌లో రావడం లేదనిపిస్తోంది. నైజాంలో ఈ మూవీని దిల్ రాజు డిస్ట్రిబ్యూట్ చేశాడు. ఇక చివరగా సంక్రాంతి బరిలోకి దిగింది సంక్రాంతికి వస్తున్నాం చిత్రం. ఈ మూవీ కేవలం మూడ్రోజుల్లోనే వంద కోట్లకు పైగా రాబట్టింది. డాకు మహారాజ్ కంటే స్పీడుగా కలెక్షన్లను పెంచుకుంటూ పోతోంది. ఈ మూవీ లాంగ్ రన్‌లో 250 కోట్లకు పైగానే రాబట్టేలా కనిపిస్తోంది. ఈ సంక్రాంతికి దిల్ రాజు భారీగా నష్టపోతాడని అనుకున్న వారంతా షాక్ అయ్యేలా సంక్రాంతికి వస్తున్నాం వసూళ్లు వస్తున్నాయి. అక్కడ పోయిన డబ్బులు ఇక్కడ వచ్చేలా ఉన్నాయని అంతా ఫిక్స్ అయ్యారు.

ఇక సంక్రాంతికి వస్తున్నాం సినిమా సక్సెస్ అవ్వడంతో దిల్ రాజు మొహం వెలిగిపోతోంది. తాజాగా సక్సెస్ మీట్‌లో దిల్ రాజు చాలా ఓపెన్ అప్ అయి మాట్లాడాడు. డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్న టైంలో పెళ్లి సందడి, నిర్మాతగా ఆర్య.. చాలా కిక్ ఇచ్చాయని, క్లిష్టపరిస్థితుల్లో ఆ చిత్రాలు ఆదుకున్నాయని అన్నాడు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత తన 58వ చిత్రమైన సంక్రాంతికి వస్తున్నాం సినిమా క్లిష్ట పరిస్థితుల్లో వచ్చి హిట్ అయిందని దిల్ రాజు అన్నాడు.సక్సెస్ ఈవెంట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ.. సినిమా ప్రమోషన్స్‌లో మేం ఎంతో చెబుతాం.. సినిమా బాగుందని అంటాం.. అదంతా మా అంచనా, మా ఊహ.. కానీ అవే మాటలు ఆడియెన్స్ నుంచి వచ్చినప్పుడు మాకు సంతోషంగా అనిపిస్తుంది.. ఈ సినిమాకు అద్భుతమైన విజయాన్ని అందించారు.. ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుందని అనిల్ ముందు నుంచి చెబుతూనే ఉన్నాడు.. వెంకటేష్ ప్రొడ్యూసర్స్ హీరో.. సినిమా అయిపోయిన తరువాత కూడా ప్రమోషన్స్‌లో పాల్గొన్నారు.. అసలు ప్రమోషన్స్ ఎలా చేయాలో మళ్లీ అనిల్ రావిపూడి వద్ద నేర్చుకోవాలి.. ప్రమోషన్స్ సరిగ్గా చేస్తే.. ఎలాంటి ఓపెనింగ్స్ వస్తాయో ఈ మూవీ నిరూపించింది... ఈ సంక్రాంతిని మేం ఎప్పటికీ మర్చిపోలేం.. మాకు అద్భుతం జరిగింది.. అద్భుతమైన విజయాన్ని అందించారు' అంటూ ఎమోషనల్ అయ్యాడు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com